# ఈవారం కథ

# స్మృతి

## — బి.ఎస్. రాములు.

"వెమకటి ప్రేమలు యిపుడు లేవు. వెమకటికాలం మల్లరాదు. ఆ ప్రేమలే వేరు. ఇపుడు భయ్యం లేదు. భక్తి లేదు. అంతా ఆజాద్ అయిపోయింది. ఎక్కడజూడు స్వార్థం. ఈ అవినీతి పోవాలంటే మెలటరీ గవర్నమెంటు రావాలె...మొన్న కరెంటు మోటారు కాలిపోయింది. ఇంకో ట్రాన్స్ఫారం వెయ్యమంటే ఒక్కొక్కడు..." అరగంట మండి అంజయ్య అదేపనిగా అరుస్తూనే వున్నాడు... అది తాగిన మైకమో, లోకజ్ఞానమో అర్థంకాక అతని ఎదురుగావున్న అక్కలు, చెల్లెండ్లు, బావలు అవునంటూ తలలూపుతున్నారు. అంజయ్య భార్య బిగకట్టిన గోచీ చీరతో చెవులనిండా సొమ్ముల్తో వడ్డిస్తోంది. కొక్కుల మల్లేశంకు అవన్నీ చెవిలో మైకు పెట్టినట్టు వినపడుతూనే వున్నాయి. అంజయ్య మాటలు కల్లు మత్తులా అతని హృదయంలో మెల్ల మెల్లగా దిగబడుతున్నాయి. కలుగజేసుకుందామా అని అయిదారుసార్లు అనుకుని మర్యాదగా వుండదని నోరుమూసుకున్నాడు. అయితే క్షణక్షణానికి ఆ చర్చ శృతిమించుతోంది.

కొండ గట్టు తాళ్ళల్లో చెట్టుకింద ఆదివారం శెలవురోజు పిక్నిక్ అంటూ వస్తే ఇక్కడా ప్రశాంతంగా వుండనీయని చర్చ...ఛ..ఛ... మల్లేశంకు అసహనంగా వుంది. ఆ చర్చ ఎంతకు తెగుతదో సమజయిత లేదు. చూసి చూసి కల్లు వంచే గౌడ లేచిపోయాడు. "నేను గవాల్లకు కల్లు వంచి మల్లస్త...వచ్చి బాగా సేపాయే" అంటూ అంజయ్యకు బాదేసినట్టుంది. "ఈసార బీరు బ్రాండి బందైనవోల్లె గౌడులకు ఎక్కడలేని గిరాకైపోయింది...గింతమందికి గంతగనం కల్లుఎట్ల వస్తున్నదో...' అని గొణిగాడు.

మల్లేశం వద్దనుకుంటూనే మళ్ళీ అటుకేసు చూశాడు. ఈ వనంలో చెట్టుకు అటువైపు వాళ్ళు. ఇటు వైపు వీళ్ళు. అందరి విస్తార్లలో మాంసం, చికెన్, అలిచెంతగుడాలు (గుగ్గిళ్ళు) ఆడవాళ్ళ ముందు కల్లు గ్లాసులు. మగవాళ్ళు మర్రి ఆకుతో కల్లు దమ్ము పట్టి (తాగి) మాంసం గుడాల మీద పడ్డారు. పిల్లలు గూడా గ్లాసుల్తో కొద్ది కొద్దిగా కల్లు రుచి చూస్తున్నారు.

సెలవు రోజు రాగానే ఆ ప్రాంతాల్లో వందలాది కుటుంబాలు కొండ గట్టుకు పిక్నిక్‌కు బయల్దేరతాయి. సైకిళ్ళు మొదలుకొని మారుతీ కార్లదాకా కొలువుదీరినట్టు అడవీ పొలాలంట కోలాహలంగా వుంటాయి. ఎవరి వంట వారిది. ఎవరి జీవితం వారిది. చర్చల్లో ఎవరి ప్రపంచం వారిది. వంటల్లో ఎవరి తాహతు వారిది. వచ్చే బంధువుల్లో ఎవరి వీలు వారిది.

మల్లేశం కూడా అంజయ్య కుటుంబంలాగే విడిది చేశాడు. అలాగే మటమా, చికెను, అలిచెంతగుడాలు... అయితే కొంచెం తేడా. వీళ్ల పక్కన రెండు స్కూటర్లు...అలవాట్లలోను కొంచెం తేడా. మల్లేశం 'బృందం ఆకుతో కల్లు దమ్ము పట్టే సంస్కృతి నుండి దూరమయినట్టున్నారు. ఆకుతో కల్లు తాగితే ఇపుడు వారికి స్వరం తప్పుతుంది. గ్లాసుల్తో త్రాగడం వారికి అలవాటయిపోయింది.

మల్లేశం చిన్నకూతురు స్వప్న డాడీ కల్లు నింపిస్తున్నకొద్దీ గ్లాసులు వరుసగా ఇచ్చి వస్తూ ఖాళీ గ్లాసు చేరవేస్తున్నది. కల్లుకుండ పక్కన మల్లేశం అమృతం పక్కన కుదురుగా ప్రేమగా దానికే అంకితమైపోయిన దేవదానవుల ప్రతీకలా నిండుగా కూర్చున్నాడు. అతన్ని అక్కడ చూస్తే కొక్కుల మల్లేశం సారు అనే పిలిచే బదులు కల్లుకుండల మల్లేశం సారు అని యింటిపేరు మార్చేస్తారు. ఆయన బొర్ర కల్లు కుండతో నువ్వు పెద్దా నేను పెద్దా అని పోటీపడుతోంది. రెండు పండ్లూడిన దవడలతో సియ్యల్తో మల్లేశం తల్లి కొక్కుల దుబ్బక్క కుస్తీ పడుతోంది.

"అమ్మా... మన యిండ్లల్లో గీ 'బగార' (పలావు) అన్నం ఎమకట ఉండేదానే..." మల్లేశం తల్లిని కదిలించాడు. అంజయ్యకు అమ్మతో పరోక్షంగా జవాబు చెప్పించాలని కావచ్చు. దుబ్బక్క వేదాంతంలోకి వెళ్ళింది.

"ఎమకట మనిండ్లల్ల ఏం ఉండేది బిడ్డ. పడుగు పరిచేనుటానికి కాసిన గంజి అంబలి దాగిన బతికిన ఎడ్డికాలం. మా వాయిన్న చెప్తుండె...ఎమకట అన్నం దొరుకక రేగడి మట్టి తిన్నరట...మంచిగ బతుకుడంటె మక్క గట్క (సంకటి)నే పరమానందం అన్నట్టు...గా ఎమకటి కాలం గుర్తు చేయకు బిడ్డా... పటేండ్లు, పట్వారీలు దొరలు ఎంత గోసనోసుకున్నారో నీకేం ఎరుకరా...వాల్లకు కోరిన తీరుగబట్టలన్ని సొంతంగ మాలు కొమక్కొచ్చి నేసి యియ్యాలె... పైసలు అడుగవశమా...నబ్బతినట్టి (రెండుచేతుల్తదండం పెట్టి) వంగి వంగి నిలబడాలె...నోటితోటి అడ్డిగేది లేదు...అడుగుతె కతమేనాయె.. .ముప్పయి రూపాయిల బాకీకి మూడేండ్లు ముడ్డిసుట్టు దిప్పకుందురు..."

"అత్తా మరిగా అంజన్న...గట్ల ఎమకటి కాలమే మంచిగుండె అంటుండె ఒక్కమాటనవు..." దుబ్బవ్వ చిన్నల్లుడు కస్తూరి రాజేశం ఒనుగు (మరికొంచెం కలుపుడు) వేశాడు.

కల్లు వడ్డన ఆ రౌండు పూర్తిచేసి స్వప్న తన విస్తరి ముందు కూర్చుంది. గ్లాసుతో కల్లు చప్పరిస్తూ సియ్యలు కొరుకుతూ నానమ్మకేసి ఆసక్తిగా చూస్తోంది. లౌక్యం తెల్సిన దుబ్బక్కకు కోడి తప్పిపోతే కోడమీద పెట్టి ఎన్ని దిట్టాలో తెల్సు. ఇక్కడికి కొట్లాట పెట్టుకొవటానికి వచ్చినమా అల్లుడా..." అంటూ ప్రారంభించింది.

"వాల్లతోని మనకేందే సప్నా...వాల్లు ఎవుసం చేయించుకునే గుడేటి కాపోల్లున్నట్టున్నరు. ఆల్ల నగలు చీరకట్టిన తీరు, కొంగువేసిన తీరు చూస్తుంటే తెలుస్తలేదా...మందిలోని ఎమకట ఎట్టికి పనిచేయించుకుని బతికి యిపుడు పని చెయ్యక సెడిపోయిన గాద్దులు గట్లనే అంటరు. తెమకటికాలం మంచి గుండె అని...వాళ్ళ లగ్గాలకు పండగలకు పబ్బాలకు ఊరోల్లంత ఎగవడి 'ఎట్టి' జేస్తే ఎమకట ఎంత ప్రేమ...పల్లెల్ల తిని బడాయిలు చెప్పకునుటాని కేంది బిడ్డా...ఎట్టి చేసినోల్ల నడుగుతే తెలుస్తది అది బాధకు చేసిన్రో, ప్రేమకు చేసిన్రో...గీ అన్నలు వచ్చినంక అల్కగతియింది.

"నానమ్మా చీరె కట్టుడు, నగలు చూసి ఎవలది ఏకులమో ఎట్ల చెప్పవస్తదే..." స్వప్న ఆసక్తిగా అడిగింది.

"ఎమకటి మనుషులు గట్ల ఉందురు...ఇప్పుడు అందరు ఒక్క తీరుగనే గడ్తున్నరు..."

"అమ్మా...ఎమకట బతుకమ్మ పండుగులు మంచిగ చేస్తురట గదనే..." దుబ్బవ్వ చిన్న కూతురు... కస్తూరి సరోజ కల్లు గ్లాసు ఖాళీచేసి అడిగింది.

"మంచిగ అంటె మంచిగనే చేస్తురు. ఊరోల్లందరు గల్పి దొరల పట్వారీ పటేలు ఇండ్లల్ల బతుకమ్మలు తీసుకుని ఆడుటానికి పోవాలె...అన్నెల్ల మంచిగ కననడ్డోల్లను వాల్లు ఎవుడు యింటికి పిలిసి పట్టెమంచం ఎక్కుమంటరో తెలువది...గొడ్లకొట్టంలనో, పెరట్ల మంచెల కాడనో... ఎక్కడ గుంజుక పోతరో తెల్వది... మంచి చీరకట్టుకోను భయం...ఎవనికంట్లె మన్నుపడుతదో... తెలువది... నన్ను గట్ల చిన్న దొర గుంజిండని...నో రాత్రి పొలం మంచి రాంగ మీవాయిన్న మా అన్నగాడు తమ్ముడు గల్పి పొట్టు పొట్టుతోమి, పురసోల్ల (పురీషాలు) వడివెట్టి చెయ్య యిరుగ్గొట్టి ఆ ఊరు యిడిసిపెట్టి యిపుడున్న ఊర్లెకు బతుకచ్చినం... ఎమకట గట్ల సాగిచ్చుకున్నోల్లకు ఇపుడు కాలం చెడిపోయిందనిపియ్యదా..."

"ఎమకట ఏమున్నది బిడ్డా...ఆల్లకు ఇపుడు అగ్గువకు కూలికి మనుషులు దొరుకుత లేరని బాధ. ..యాడాదికి యిన్ని మక్కలు జొన్నలు పారవోస్తె సాకల్లు మంగల్లు శాలోల్లు వడ్లోల్ల అన్ని పనులు చేసేకాలం పాయే...మాలోల్లు మాదిగోల్లు అరబ్బు దేశాలకు వోయి సంపాయించుక రావట్టిరి. ఆడోల్లు బీడీలు సెయ్యవట్టిరి. ముప్పై రూపాలన్న మన్నా పాలం పనికి పోకపోయిరి... అందరూ తెల్ల బట్టలేసుకొని తెల్లగ బతుకవట్టిరి...యివన్ని జూసి ఎందుకు కండ్లు మండై బిడ్డా... ఎమకటి ఎడ్డికాలం గాకపాయె...అరె తొరెయి అంటే యర్రవట్టిరి. గీ అన్నలచ్చినంక అందరి పెద్దిరుకాలు పాయె...అందరు ఆజాదైపోయ్నిమ అని అంటె అనరా బిడ్డా...ఎట్టి చేయించుకొని కాలుమీన కాలేసుకొని బతికినోల్లకు ఎమగటి కాలమే మంచిగుండకపోతె...ఏది మంచిగుంటది బిడ్డా.. ." దుబ్బవ్వకు కల్లు నిషా ఎక్కుతుంటే ధైర్యంగా గొంతు విప్పుకుంటోంది. ఎక్కడి జ్ఞాపకాల్లో కడుపులోంచి దేవుకొస్తున్నాయి.

"బిడ్డా...ఎమకట గిట్ల మాంసం తిందామంటె ఎల్లకపోవు...రోగమచ్చిన గొర్రెలు సచ్చిపోతే అగ్గువకు కొమక్కవస్తురు...సచ్చిన గొడ్లకు సంకలు గట్టెరశాలీడు...అని పేరు బదునాంజేసిన్రు. ..ఎవలు మెచ్చని చీరెలు దోతులు అమ్మక మీదవడితే కట్టుకోక తప్పదతా...దాంతోని సాలె సంకటం. గోసిల యిరుకటం అని ఎక్కిరిస్తురు...మనం నేసిన బట్టలు గట్టుకుని మననే పేరువాల జేస్తురు. ఇయ్యాలంటె మిల్లులచ్చినయి. ఎమకటిసుంచి రాజుల నుంచి సిన్నోల్లు పెద్దోల్లు అందరు కట్టింది ఎవల బట్ట. నాగరీకం నేర్పిన మనకే పేరువాల వెట్టి ఎక్కిరిచ్చినకాలం అది...తీరుకొక్క బట్ట వేసింది మన కులపోల్లు గాదా...బట్టల్లేని మనసులు ఎడ్డిమనసులవరా...

"ఎమకట ఏమున్నదిరా...ముప్పయి ఏండ్ల కిందటిదాక కూడా దేనికైనా ఎడ్ల బండే గతి. మనకు ఎవుసం లేకపాయె. ఎడ్లబండి మనకెక్కడిది. ఎక్కడికన్న జాతర పోవాలంటె ఎడ్లబండి కిరాయకు అడుగుతె ఎక్కడలేని ధర చెప్పిరి...ఎవుసపు ఎడ్లు బండికిరాయికు కట్టమనిరి...నువ్వు కడుపుల వడ్డపృగిట్టనే కొండగట్టు ఆంజనేయస్వామికి మొక్కుకున్నం. నేను నీల్లు పోసుకుని వుంటి. అయిదో నెల...కొండగట్టుకు కచ్చురం కట్టుమంటే ఎవలు కట్టకపోయిరి...కోడిపుంజు, సామాను మోసుకోని అందరం ఒక రోజంత నడుసుకుంట ఓ రాత్రికి ఇక్కడికి చేరినం...మీ అక్క నడువ రాక... మీ వాయిన్న భుజం మీద ఎత్తుకుని నడిసిందు...కాల్గన్ని పీక్కపోయె...తెల్లారి మల్ల గుట్టెక్కి దిగేటాల్లకు పిక్కలు వాయె...ఏందిన్నంకొడుకా...ఇపుడేమో స్కూటర్లమీద రావడ్తిమి సామాను దీస్కోని బస్సులలో రావడమి...అన్ని గ్రైండర్ల దంచుకొని రుబ్బుకొని వచ్చి గంటలోపల వంట చేస్తిమి. ..ఆకాలంల...గిన్నితీర్ల వంట లెక్కడ వచ్చురా...చింతపండు చారు తీరుగ ధన్యాలపొడి యింతకారం ముద్దవేసి ఉడికిస్తే పులుసును ఊదుకుంట తిందుంటిమి...ఇపుడు జూడు...కొండగట్టుమీదికి కూడ రోడ్డేసిరి బస్సులు స్కూటర్లు రావట్టె...

"అపుడు రాత్రుల్లు ఎంత భయమయ్యేటిదో... గీకరెంటు ఎక్కడిదిర...పొద్దుగూకుతే చీకటివడె. ఆయిందపు (ఆముదాల) నూనెతోని దీపంతల యింతదీపం ఎలిగిచ్చుకొని గడ్క తినిపంటె మల్ల తెల్లారెదాక. ..ఎన్ని దోమలురా...అపుడు...మీనాయిన్న మగ్గంనేసినేసి అదే పోతది లెయ్యి అనుకుంట గదే సలిజరంతోటే సచ్చిపాయె...నీకన్నముందుపుట్టిన బిడ్డ మూడేండ్లకే ఃపోషమ్మ (మశూసి) అయి సచ్చిపాయె...మా అయ్య పల్లెలు తిరిగి బట్టలు ఉద్దెరమీద యిచ్చిరాంగ చీకట్ల పురుగు (పాము) కుట్టి సచ్చె...గప్పుడు గిన్ని మందులు గింత మంది డాక్టర్లు ఎక్కడున్నర్రా...ఏదో పేడు (పుల్ల) కుచ్చుకున్నదనుకొని మా అయ్య అట్లనే నడుసుకుంట యింటికచ్చి మరుసులు (మరుగులు) కక్కి సచ్చె...మంత్రం ఏయించుటానికి కూడ టైం లేకపాయె...

"మా సెల్లె బాలెంత రోగం వచ్చి ధనుర్వాతంతోని కొట్టుకొని కొట్టుకొని సావమిడిసె...ఏందిన్నా నాకు కడుపు నొప్పొనాయె...తక్కలి ఆకు ఎల్లిపాయకారం దంచుకుని ముద్దలు మింగుడు దప్ప వాగోస చూసినోల్లెవలురా...యాల్లకు కండెలు సుట్టి అందియ్యకపోతె ల్యాకబద్దవట్టి మీ వాయిన్న వాలగ్గం జేసు...గొడ్డును కొట్టినట్టు కొడ్తుండె...పడుగు పరిచేసుటానికి గంజి అడుక్క రమ్మను. ఆల్లు పోంగనే పోస్తరా...ఏదో పని జెప్పిం...ముచ్చట వెట్టిం...మీ వాయిన్న ఇంత సేపు ఎవల దగ్గర పన్నవులంజే అని సికెంటికెలు వట్టి ఎట్ల కొట్టుతుండె...భగవంతుడా...గా కట్టాలు పగోల్లకు కూడ వద్దు.

"ఎన్నని ఏగచ్చినర...నిన్ను సదివిచ్చుటానికి ఎంత కష్టమైందిర...బడి లేనప్పడల్ల మగ్గం నేయిమ... మను ఆటకోయిలతనం జేస్తె...నీమీద ఎన్ని ల్యా... ద్దలు (పడుగు పేకల మధ్య వాడే వెదురు బద్దల... యిరిగినయో...నీకు యాదికి ఉన్నాదిర...

"మీ వాయిన్న ఉన్నపుడు సుకపడలే...పోయిన... సుకపడలే...గీ బీడీలు చేసుడంటవచ్చినంక కొం... నయమైంది...లేకపోతే మన శాలోల్లంత ఆక... సచ్చిపోదురు కొడుకా...బొంబాయి బీవండిల ఎ... మందికని సాంచెలల్ల పని దొరుకుతదిర...పోర... ల్లను వట్టుకొని నేను ఇక్కడ మీ వాయిన్న ఒక్క... అక్కడ...బొంబాయి పొట్టకు దినుకుండ కడవుగ... కొని యిన్ని పైసలు పంపిస్తె...గీకాడికి అచ్చింది... కష్టాలు పడితె నువ్వు ఎదిగినవుర..."

"సదువైనంక ఉత్తగనే తిరిగిని...బీడీలు చెయ్య... అంటే నీ పావం వంగకపాయె...దుకాన్ల జీతన... టిని గని బీడీలు చేయకపోతిని...ఏదోగా "ఆ... మల్లన్న జాబుల మాట యిరవై రూపాయల... నౌకరి దొరికె..."

"ఆపతి మల్లన్న కాదత్తా...హాఫ్ ఎ మిలియ... జాబు అనే స్కీము కింద పందొమ్మిది వంద... డెబ్బయి మూడుల హెచ్.సి సరీన్ అనెటాయన గ... ర్నర్ పరిపాలన ఉన్నప్పుడు అయిదు లక్షల ఉద్యోగా... అని పెట్టిండు..." కస్తూరి రాజేశం సవరించాడు.

"ఏదో అల్లుడా...అదేదో నాలిక తిరుగకపాయె... గానౌకరిచ్చి గుట్టలల్ల పల్లెలపొంటి ఏస్తె. నే... ఎంత ఏడ్చినమనుకున్నవు...మంథెని మా దేవుప్ప... దాటిపోవాలె...కాని రాజ్యం అది...ఎందుకు బి... గంత దూరం వద్దని ఏడ్చిన...ఏమో...దొరలెస... టోల్లో...దొంగలు ఎసొంటోల్లో...ఎవలు కండ్ల... మన్నుపోసుకుంటారో...వానాకాలంలో అటు చిక... వడితె మల్ల ఎండలు ముదిరెదాక ఆ వూర్లెకె... ఎటు పోరాకపోవు...చుట్టు వాగులు, బురదలు... ఈడు...ఏంది నీయ...అది మన కరీంనగర్ జి... నేనాయె...నేనేమన్న బొంబాయి పోతున్నానె.... అ... ఈడు జనుపునెయి సంచిల బట్టలు పెట్టుక... వందుకోను రెండు గిన్నెలు ఏసుకొనిపాయె... క్కడ నాలుగేండ్లు జేసి జగిత్యాల తాలూకా... తబాదిలా (బదిలీ) చేయించుకున్నంక బతుకు తి... మాయె...అప్పటిదాకా ఈ కోడలు నేను సంసార... జెయ్యపోతిని. యిదువు కాగితం కోసం కులం... పంచాయతే వెట్టిచ్చె...మీ మామపోయి నేను ఒక... దాన్ని ఆ పంచాయతులన్ని ఏగిస్తి...కుల పెద్దల... కల్లు పోయించి పోయించి దీని పంచాయతుల... నా మెడల గుండ్లు (బంగారు గుండ్ల) అమ్మితి...

"ఇపుడు...ఎవలు సుకపడ్తున్నరే...కోడలా...మే... గంతగనం కష్టపడితె నువ్వు నీ మొగడు-నీ పి... గాన్ల సుకపడుతున్నరు...ఇపుడు సన్నను నెల... నూరు ఫీజు లిచ్చుకుంట ఇంగ్లీషు మీడియంల స... వియ్యవడ్తిరి...ఇప్పడు నా కొడుక్కు నెలకు అయిద... వేలు వస్తున్నయి. ఎమకట ఏమున్నదే కోడలా... రువై నంబరు (దొడ్డు ముతక) చీరెలే గతి...ఆర... నంబరు (సన్నపు చీర) చీరెలు అపుడు ఎం... మందికట్టిన్రు...ఇపుడు అందరు అరవై నంబర... నూటిరువై నెంబరు చీరలు... ఇంకా ఏంటెంటియె... చీరెలు...ఎమకట గివన్ని ఎక్కడియే కోడలా..."

"ఆల్లు గుర్తు వడ్తలేరుగని...గీ అంజయ్య నాయి... నేరా...గప్పుడు ఎమకట...కొండ గట్టుకు కచ్చుర... కట్టుమంటె కట్టలేదు...ఈ అంజయ్య అమ్మమ... గారింటికాడ పెరిగిండు...వాల్ల అవ్వలు ఇద్ద... మేనమామలు లేకుండిరి. ఆల్ల తాత పోయి... నవోల్లె...అంజయ్య అవ్వ అందర్ని తల్లిగారింటి... బయల్దేర దీసింది. అక్కన్నే భూమి జాగాల... మంచిగ ఉన్నయని... ఉన్న ఊరుల అమ్ముకు... ఊరిడిసి పోయిండు...ఆటెన్క అయివేండ్లకు మన... ఆ ఊర్లెకెల్ల ఎల్లి (బయల్దేరి) వచ్చినం...


"అయినా ఆల్లకేమైందిరా...రెండు కరెంటు... మోటార్లచ్చినై. కెనాలు కాల్వ క్రింద రెండు పంట... భూములు...వాల్లుగూడ స్కూటర్ల మీద తిరుగుత... న్నరు...ఎమకటి తీర్ల ఏమన్న యాతాలు (ఏతం)... పోస్తున్నరా...మోటగొడ్తున్నరా...స్టార్టర్‌ఒత్తి ఫురుసత్ (తీరిక)గా ఆపని ఈపని చేసుకుంటరు. సిన్నప్పడు నీఅంత వున్నప్పడు ఎంత కర్రెగవుండె అంజయ్య ఇపుడు జూడు...నీడ పట్టున ఉందుకుంట ఎంత తెల్లనడ్డరో...మల్ల ఎమకటి కాలమే మంచిగుంట... దంటరు...ఎద్దుగుద్ద పొడుసుకొని బతికిన ఎమకటి కాలం తీరుగనే వున్నదా గిపుడు...మొన్న సప్న పుట్టిన రోజుకు దాని దోస్తులు మనసుట్టాలు ఎంత మంది వచ్చిన్రు...ఎమకట లగ్గాలకు కూడ గింతమంది రాకపోదురు...ఏకులవోల్ల లగ్గంకు ఆకుల పోల్లె వస్తురు. ఇపుడు కులపోల్లకన్నా...

(మిగతా 13వ పేజీలో)



# మీరు ఎనొరెక్సిక్‌లా?

## హెల్త్ క్లబ్



వాసవి పందొమ్మిదేళ్ళ అమ్మాయి. ...ద్దుగా, బొద్దుగా బొండు మల్లెలా ...టుంది. గుండ్రటి ముఖంలో పదహా...ల తెలుగుదనం, అమాయకత్వం కల ...వుగా గుబాళించే ఆ పిల్లంటే అందరికీ ...మే. ఆ ఇష్టంతోనే అందరూ ఆ అమ్మా...ని "బోండాం" అని పిలుస్తుంటారు. ...వాట్లైన పిలుపుకు ఆ పిల్లకూడా ఏ ...త్రం కోపం తెచ్చుకోకుండా బదులు ...కుతుంది. కానీ ఈ మధ్య ఆ పిల్లలో ... మార్పు, కళ్ళల్లో కళ తగ్గింది. ...గ్గలు కొంచెం పీక్కుపోయాయి. "ఏంటి ...ండాం, ఒంట్లో బావోలేదా?" అన్న కృష్ణ ... ప్రశ్నకు, వాసవి ఎర్రగా చూసి, ...దిగో, ఇకనుంచీ నన్నలా బోండాం అని ...వొద్దు" అంటూ చర చరా గదిలోంచి ...్రపోయింది. కృష్ణ అయోమయంగా ...సింది. "ఏమైందీ పిల్లకి... అసలు మన ...కంలో లేనట్టే ప్రవర్తిస్తోంది. తిండికూడా ...గా తినడం లేదు..." కృష్ణ చెబుతోంది. ... మాటలు విన్న వాసవి తండ్రిలో 'ఏదో ...లియని కంగారు బయల్దేరింది. "కృష్ణా, ...న్నాళ్ళనించీ వాసవి ఇలా ప్రవర్తిస్తోంది?!" ...ండ్రి గొంతులో ఆదుర్దాకు కృష్ణవేణికి ...ర్థం తెలీలేదు. "ఓ రెండు మూడు ...లలనుంచీ".

వాసవిని ఆ సాయంత్రమే వాళ్ళనాన్న ...క్టర్ దగ్గరికి తీసుకెళ్ళాడు. మొట్టమొ...టగా వాసవి బరువు చూశాడు డాక్టర్. ... పిల్ల మామూలుగా వుండే బరువు ...న్నా నాలుగు కిలోలు తగ్గింది. వాసవి ...ముఖంలో ఆనందం రేఖా మాత్రంగా ...రిసి మాయమైంది. కానీ దాన్ని చూడనే ...చూశాడు డాక్టర్. అతనికి వాసవిలో ...ప్పుడిప్పుడే పొటమరిస్తున్న రుగ్మత ఏమిటో ...చాయగా అర్థమైంది. "ఎనొరెక్సియా ...ర్వోసా" ఇదీ ఆ రుగ్మత పేరు. గ్రీకులో ... పదానికి అర్థం "ఆకలి చచ్చిపోవడం".

... మన సంస్కృతి ఆడపిల్లలకు "ఏడు ...మల్లెలెత్తు" అనే సౌందర్య సిద్ధాంతాన్ని ...మారిపోసింది. ఇప్పుడు అంతర్జాతీయ ...వణిలో 'అందం' పేరుతో విషంలా పాకు...తున్న 'బ్యూటీకల్చర్' గోరు చుట్టుమీద ...రోకటిపోటైంది. దీంతో యువలోకం, ముఖ్యంగా యువతులు ఈ 'సౌందర్య ...స్పృహ'కు బలైపోతున్నారు. నిర్దిష్టమైన కొల...తల్లోకి శరీరాన్ని కుదించడానికి తిండిమానే...యడం, తిన్న తిండిని వాంతి చేసుకోవడం వంటివి చేస్తున్నారు ఈ మధ్య అమ్మాయిలు. ఇదంతా సన్నబడ్డానికి, స్లిమ్‌గా కనిపించడానికి అమ్మాయిలు పడుతున్న అగచాట్లుగా కనిపిస్తుంది కానీ, ఇదొక భయంకరమైన మానసిక వ్యాధి ప్రారంభ లక్షణమన్నది మనకు స్థూల దృష్టికి తెలియదు. 'ఎనొరెక్సియా నెర్వోసా'తో సంవత్సరాల తరబడి తిండిమానేసి, ఎముకల గూళ్ళుగా మారిపోయి, చివరికి కృత్రిమ ఆక్సిజన్‌తో కొన్ని గంటలపాటు బతికి, చిన్న వయసులోనే మరణించిన అమ్మాయిలున్నారంటే ఈ రుగ్మత ఎంత భయంకరమైనదో అర్థం చేసుకోవచ్చు.

మానసిక అలజడి, ఒత్తిడి 'ఎనొరెక్సియా నెర్వోసా' గా బయటపడుతుంది. దీంతో రోగులు తమను తాము నిరాహారంగా వుంచుకోవడంవల్ల ఆత్మస్థైర్యాన్ని పొందడం ప్రారంభిస్తారు. తాము అలవిమించిన లావు, బరువు వున్నామన్న నమ్మకంతో వాళ్ళు సుదీర్ఘ ఉపవాసాలకు ఉపక్రమిస్తారు. తనకు కలిగిన అవమానాల్నీ, చేదు అనుభవాల్ని మనిషి ఏ రకంగా స్వీకరిస్తున్నాడన్న మానసిక విశ్లేషణ లేకుండా దీనికి ఎంత వైద్యం చేసినా ఫలించదు.

'ఎనొరెక్సియా నెర్వోసా' అనేది ఏ ఒక్క వర్గానికో పరిమితం కాదు. సమాజంలోని అందరికీ, అన్ని వర్గాలకు వచ్చే అవకాశం వుంది. 'ఎనొరెక్సియా నెర్వోసా' ను కనుగొనడానికి నిర్దిష్టమైన లక్షణాలేవీ లేవు. ఒక్కోసారి వ్యక్తిలో ఏదో ఉన్నత శిఖరాన్ని అందుకోవాలనే కాంక్షగాను, మరోసారి ప్రతి దాంట్లోనూ తప్పులు పట్టే తత్వమూ వీళ్ళలో వుంటాయి. పిల్లలు తిండి మానేయడం ప్రారంభించినపుడు తల్లిదండ్రులు కనిపెట్టి వెంటనే వైద్యపరమైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం తప్పదు. ఈ వ్యాధిగ్రస్తులకు మందులతోపాటు మానసిక వైద్యం, ఇంటా బయటా ఆదరణ పూర్వకమైన వాతావరణం అవసరమవుతాయి. కానీ బలవంతంగా తిండి తినిపించడానికి ప్రయత్నిస్తే వైద్యం వికటించే ప్రమాదముంది.

మానసిక చికిత్స ముఖ్యంగా తల్లిదండ్రులు–పిల్లల మధ్య వుండే సంబంధాల మీద కేంద్రీకృతమవుతుంది. పిల్లలు తిండి వద్దంటున్నారంటే దానర్థం వాళ్ళు తల్లిదండ్రులు తమమీద చూపుతున్న శ్రద్ధాసక్తుల పట్ల ఇబ్బంది పడుతున్నారు. స్కూలుకు వెళ్ళడం, లేదా మరేదైనా మార్పును జీర్ణించుకోలేనప్పుడుకూడా పిల్లలు ఈ విధంగా ప్రతిస్పందిస్తారు. ఎనొరెక్సియాతో బాధపడే పిల్లలు చాలా బుద్ధిమంతుల్లా చెప్పినమాట వింటుంటారు. కానీ వాళ్ళ మనసులో అణగిన కోపం, తిండిమీద ప్రభావం చూపెడుతుంది. 'ఎనొరెక్సిక్'లతో మనసు విప్పి మాట్లాడడమే మందు. కానీ దానికికూడా తగిన సమయం వచ్చేదాకా పెద్దవాళ్ళు, కుటుంబ సభ్యులు ఓర్పు వహించాల్సిందే.

"ఎనొరెక్సియా నెర్వోసా" లాంటిదే 'బలిమియా నెర్వోసా'కూడా. ఎక్కువ కేలరీలు కలిగిన ఆహారాన్ని వెంట వెంటనే ఎక్కువ మోతాదుల్లో తినడంవల్ల ఈ వ్యాధి వస్తుంది. మానసికోద్వేగాలను శృతి చేయనంతవరకు ఈ వ్యాధి దారికి రాదని క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ సుజాతా శర్మ అంటున్నారు. మద్యం, మాదక ద్రవ్యాలు, సిగరెట్లు, కాఫీలలాగా ఎనొరెక్సియా నెర్వోసా కూడా ఒక 'అడిక్షన్' మెదడులో ఆహారానికి, జీర్ణానికి సంబంధించిన భాగంలోని లోపాలే ఈ వ్యాధికి దారి తీస్తాయి. ఇక్కడ 'ఎనొరెక్సిక్'కు తిండికన్నా మానసిక స్వాంతన ముఖ్యమనే విషయాన్ని గ్రహించాలి.

### అనుమానించాల్సిందే

ఒక వ్యక్తి ఎనొరెక్సియా నెర్వోసాతో బాధపడుతున్న విషయాన్ని ఈ కింది లక్షణాల్ని బట్టి తెలుసుకోవచ్చు.


* భోజనం చేయకుండా సాకులు చెప్పి తప్పించుకుంటుంటే
* ఒకే రకమైన భోజనం మాత్రమే చేస్తుంటే
* హోటళ్ళలో తినడానికి ఇష్టపడకపోతే
* భోజనం తక్కువ పాళ్ళలో తీసుకుంటుంటే
* ఎప్పుడూ తన్ను తాను కొలతలు చూసుకుంటుంటే
* ఉదయాన్నే చురుగ్గా వుండి మధ్యాహ్నానికి అసహనంగాను, రాత్రిళ్ళు నిద్రపట్టకుండా వుంటేను.
* భోజనం తరువాత బాత్‌రూంలో కెళ్ళి వాంతి చేసుకుంటుంటేను.
* బహిస్టు ఆగిపోతేను, ఈ లక్షణాలుంటే ఆ వ్యక్తి ఎనొరెక్సియా నెర్వోసాతో బాధపడుతున్నట్టే!

–బి.వి.కె.ఉషారాణి

# కిడ్నీ సమస్యల్ని పెంచే వేసవి

మనిషి శరీర అవయవాల్లో మూత్రపిండాలకున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు! శరీరంలో పొత్తికడుపు వెనక భాగాన నాలుగంగుళాల పొడవు కలిగి చిక్కుడుబద్దల ఆకారంలో వుండే మూత్రపిండాలు – వాటికి దగ్గరగా వున్న మూత్ర సంచి (మూత్రకోశం) మాలిన్యాన్ని నీటి రూపంలో వెలుపలికి పంపే మూత్రనాళం – ఇవన్నీ సరిగ్గా పనిచేయకపోతే మనిషి మనుగడ దుర్భరమవుతుంది. ఈ మూత్రపిండాలు రక్తంలో మాలిన్యాన్ని వడబోసి శుద్ధమైన రక్తాన్ని శరీరానికి అందించి, మాలిన్యాన్ని బైటకు పంపిస్తాయన్నమాట. అంటే మనిషి శరీరంలో మూత్రపిండాలు రక్తాన్ని వడగట్టే వడబోత యంత్రాల్లా పనిచేస్తాయి. శరీరంలోని మాలిన్యం మూత్రనాళాల ద్వారా నీటి రూపంలో మూత్రకోశానికి చేరి అక్కడ నుంచి బైటకు వెలువడతాయి.

వేసవికాలంలో ఎక్కువగా మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడే ప్రమాదం వుంటుంది. ఇలా రాళ్ళు ఏర్పడితే అవి మాలిన్యం బైటకు వెలువడకుండా అడ్డుపడడమేగాక ఎంతో బాధను కలిగిస్తాయి. ఈ ప్రమాదం నివారించడానికిగాను వేసవి కాలంలో నీళ్లు ఎక్కువగా తాగాలి. పాలతో తయారు చేసిన పదార్థాలు, మాంసాహారం ఎక్కువగా తింటే అవి గడ్డకట్టి రాళ్ళలాగా



మూత్రపిండాల్లో చేరే ప్రమాదం వుంది. మూత్రనాళంలో రాళ్ళు చేరడం, మూత్రాశయం సంకోచవ్యాకోచాలు చెందడం, రాళ్ళ వల్ల మూత్ర ద్వారం మూసుకుపోవడం వల్ల కూడా శరీరంలో మాలిన్యం బైటకు పోకుండా రక్తంలో చేరుతుంది.

మూత్రపిండాలలో రాళ్ళు చేరితే శరీరానికి రంధ్రం చేసి, ఆ రంధ్రం ద్వారా ట్యూబును లోనికి పంపి ఆ రాళ్ళను పగలగొట్టడం ఒక పద్ధతి. దీనిని కీ హోల్ సర్జరీ అంటారు. ఇదిగాక పురుషుల మూత్ర ద్వారం గుండా ఒక ట్యూబును లోపలకి పంపి రాళ్ళను తొలగించే పద్ధతిని పి.సి.ఎన్.ఎల్. శస్త్ర చికిత్స అంటారు. అలాగే మూత్రపిండాలలో పెద్ద రాళ్ళు ఏర్పడితే లిథోట్రిప్సీ అనే యంత్రం ద్వారా వాటిని పగలగొట్టవచ్చు. మూత్రపిండాలు పూర్తిగా చెడిపోయినట్టు డాక్టర్లు నిర్ధారిస్తే డయాలసిస్ పద్ధతి ద్వారా కృత్రిమంగా రక్తాన్ని వడపోస్తారు. తర్వాత కిడ్నీ మార్పిడి (ట్రాన్స్‌ప్లాంటేషన్) ద్వారా ఆరోగ్యవంతుడి మూత్రపిండాన్ని రోగికి అమరుస్తారు.

– డాక్టర్ కమ్మెల శ్రీధర్

# స్మృతి

(12 వ పేజీ తరువాయి)

దేస్తులే ఎక్కు వస్తున్న...ఎమకటి రాజులు కూడ గింత మందికి భోజనాలు పెట్టిన్రో లేదో...పెండ్లిల ఎంత మంది...ఎంత సంబ్రం...ఎమకట మీరు ఇరవై యైదు మంది–మేం ఇరవై అయిదు మంది అవి పెండ్లికి వచ్చెటోల్లమ కరారు చేసుకుందురు. కచ్చెరాలకు ఎవలు గడ్డి వెయ్యాలె...అవి కొట్లాటవుతుండె...వడ్డన కూడ కులం తప్ప తీస్తురు.

కల్లు తాగుతూనే వున్నారు. గుడాలు మాంసం చికెన్ పొట్లల్లో పడుతూనే వున్నాయి. ముచ్చట్లు నడుస్తూనే వున్నాయి. దుబ్బక్క మరింత నేదాంతంలో పడిపోయింది. అటు అంజయ్య ఏదో వరుకుతూనే వున్నాడు...ఆ చర్చలు వింటే మేధావులు మూర్ఛ పోవాల్సిందే...స్వప్నకు పిల్లలకు అదంతా స్వప్న సందేశంలా ఆసక్తిగా వుంది...సకుటుంబంగా పిక్నిక్ రావడంలో వుండే సౌకర్యమే ఇది. హృదయాలు విచ్చుకుంటాయి. పిల్లలు పెద్దలు తమ చరిత్రను సంస్కృతిని తమకు తెలియకుండానే తెల్సుకుని ఒంటబట్టించుకుంటారు.

* * *

కస్తూరి దుబ్బక్కకు కడుపు నొప్పి కోసం ఆపరేషన్ అయి ఆసుపత్రిలో వుంది. కోడలు సపర్యలు చేస్తోంది. ఇద్దరికి క్యారియర్ తీసుకుని మధ్యాహ్నం బయల్దేరాడు మల్లేశం. ట్రాఫిక్ జాం అయిపోయింది. ఏందో చూద్దామని స్కూటర్‌ను నెట్టుకుంటూ ముందుకు కదిలాడు. లో వోల్టేజి వల్ల కరెంటు పంపు సెట్లు కాలిపోతున్నాయని, గిట్టుబాటు ధరలు కావాలని ఎవరో అరుస్తున్నారు. ఎక్కడో చూసినట్టు గుర్తొచ్చింది. కొండగట్టు కాడ ఒకే చెట్టు కింద అంజయ్య.

ట్రాఫిక్ జాం అయిపోయి రెండు గంటలైంది. పోలీసులు లాఠీఛార్జీ చేయడానికి నెనకా ముందాడుతున్నారు. మల్లేశం ఏదో అందామనుకునే లోపలే అదే మాట ఎవరో అనవే అన్నారు.

"అంతా భయం లేకుండైపోయింది. రోడ్డుమీద తాత జాగీరువున్నట్టు ఇదేం కథ...ఛఛ...మిలటరీ ప్రభుత్వం వస్తేగానీ తిక్క కుదుర్ది"

అంజయ్యకు ఆ మాటలు ఎక్కడ తాకాలో అక్కడ తాకాయి. అటుకేసి తీక్షణంగా చూశాడు. "అవండయ్యా అవండి...రైతే దేశానికి వెన్నెముక అంటారు...మమ్ముల కాల్చి చంపుటానికి మిలిట్రీ ప్రభుత్వం కావాలంటరు"

"మస్తే కోరితివిగదయ్యా మిలిట్రీ ప్రభుత్వం" అని మల్లేశం ఆపబోయి నోరు మూసుకున్నాడు. వెనక్కి తిరిగి సందుల్లోబడి ఆసుపత్రి చేరుకుని క్యారియర్ యిచ్చేసి బడికి పరిగెత్తాడు.

స్టాఫ్‌రూంలో మొండయ్య శాస్త్రి వెనకటి కాలమే గొప్ప అని ఏదేదో కోస్తున్నాడు "...వేద కాలంలోనే..."అంటూ ఏదో కోయబోయాడు.

"బ్రాహ్మలు కూడా ఎడ్లు కోసుకు తిన్నారు. యజ్ఞ యాగాలన్న గవ్వే" అని పూరించాడు మల్లేశం. దాంతో పెద్ద వాగ్వాదమే అయింది.

"మీరు ఎన్ని చెప్పండి. వెనుకటికన్నా...సమాజం యిపుడే బాగుంది. నా పూర్వీకుల జీవితం కన్నా నేనిపుడు గెల్చుకున్న ఈ జీవితమే నాకు బాగుంది..." మల్లేశం వాదన ముందు మొండయ్య శాస్త్రి అవాక్కయిపోయాడు.

బడి వదిలాక సాయంత్రం స్వప్నను తీసుకుని మల్లేశం ఆసుపత్రి కెళ్ళాడు తల్లికోసం...ఆసుపత్రి నిండా జనం. అంజయ్యకు లాఠిఛార్జి తొక్కిసలాటలో చేయి విరిగింది. కట్టు కట్టారు. పరామర్శించడం కోసం జనమే జనం...విలేకరులు...ఎమ్మెల్యే...తోసుకొని వెళ్ళాడు మల్లేశం. "ఎమాయె ఈ కాలంల ప్రేమలు తక్కువంటివి" అని అడుగుదామనుకుని నోరు మూసుకున్నాడు మల్లేశం. డాడీని వదిలించుకొని స్వప్న అంజయ్య బెడ్ పక్కన చేరింది. "ఏమైంది అంకుల్ ఆ రోజు కొండ గట్టుకాడ కల్పివం గుర్తున్నదా అంకుల్..." అంజయ్య కంట కన్నీరు...అది కన్నీరో ఆనంద బాష్పాలో.

వచ్చేవారం కథ

**మర్రినీడ**

**–రజని**